పెద్దపల్లి : బీఆర్ఎస్‌లో చేరుతున్న వారికి కండువాలు కప్పుతున్న ఎమ్మెల్యే దాసరి

పెద్దపల్లి రూరల్ : బీఆర్ఎస్‌లో చేరుతున్న సబ్బితం కాంగ్రెస్ నాయకులు

జూలపల్లి : మండల కేంద్రంలో ప్రచారం చేస్తున్న పుష్పలత, ఎంపీపీ రమాదేవి

సంక్షేమ పథకాలకు ఆకర్షితులై చేరికలు

• ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి

పెద్దపల్లి/పెద్దపల్లి రూరల్ అక్టోబర్ 18: సీఎం కేసీఆర్ నేతృత్వంలో జరుగుతున్న అభివృద్ధి, అమలవుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పలు పార్టీల నాయకులు, యువత బీఆర్ఎస్‌లో చేరుతున్నారని ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సుల్తానాబాద్ మండలం చిన్న బొంకూర్, రెబ్బలదేవ్‌పల్లిలోని కాంగ్రెస్, బీజేపీలకు చెందిన నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. ఎమ్మెల్యే వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఊషన సంపత్, శ్రీనివాస్, కుమార్, జడల శ్రీనివాస్, బండ రవి, జడల అనిల్, ఉషన శ్రీకాంత్, మేకల సదయ్య, మహేందర్, వేల్పుల నాగ సూర్య, ఉషన కొమురయ్య, వరికిల్ల రమేష్, శంకర్, ఆర్నకొండ సంపత్, చలిగంటి విశాల్ తదితరులు భారత రాష్ట్ర సమితిలో చేరిన వారిలో ఉన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ పొన్నమనేని బాలాజీ రావు, అధ్యక్షుడు పురం ప్రేమ్ చందర్ రావు, సర్పంచ్ ఆర్నకొండ రాజు, మాజీ సర్పంచ్ న్యాలకొండ సంజీవ రెడ్డి, రైతు సమితి మండల డైరెక్టర్ కల్వల ప్రభాకర్ రెడ్డి, రైతు సమితి గ్రామ కో ఆర్డినెటర్ గుజ్జుల అనంత రెడ్డి, ఉషన కొమురయ్య, గ్రామ ఇన్‌చార్జి ఒజ్జ సంపత్, తాల్లపెల్లి మనోజ్ తదితరులు పాల్గొన్నారు. పెద్దపల్లి మండలం సబ్బితం గ్రామానికి చెందిన దాదాపు 100 మంది కాంగ్రెస్ నాయకులు ఆ పార్టీకి రాజీనామా చేసి బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యేదాసరి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ నుంచి చుంచు పెద్దిరాజు, చుంచునారాయణ, గాజుల రామస్వామి, గుర్రాల లక్ష్మీరాజం, గుర్రాల భూమయ్య, పడాల నారాయణ, ఇండ్ల అర్జయ్య, కస్తూరి సంతోష్, పల్లెర్ల నరేశ్, చెన్నోజు వెంకటాచారి, నర్సయ్య, ఎల్లయ్య, అజయ్, తిరుపతి, శ్రీనివాస్, కనుకయ్య, అంజయ్య, ఓదెలు, మధురయ్య, శ్రీనివాస్ ఉన్నారు. ఎంపీపీ బండారి స్రవంతీ శ్రీనివాస్‌గౌడ్, రైతుబంధు సమితి మండల కో ఆర్డినేటర్ ఇనుగాల అనంతరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు మర్కు లక్ష్మణ్, సర్పంచ్ చుంచు సదయ్య, నాయకులు శ్రీనివాస్, మహేందర్, సదానందం, రాజేశం, సంజీవ్, రహీం, సురేష్, రవి, పెద్దిరాజ్, తిరుపతి, నారాయణ, కనుకయ్య, బానయ్య, కుమార్, మల్లేశం సది, శ్రీనివాస్ పాల్గొన్నారు. రాఘవాపూర్, పెద్దకల్వల, గౌరెడ్డిపేట, కాపులపల్లి, అప్పన్నపేట, హన్మంతునిపేటలో ఎంపీపీ బండారి స్రవంతీ శ్రీనివాస్‌గౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మర్కు లక్ష్మణ్, పార్టీ నాయకులు ఇంటింటా ప్రచారం చేశారు. కార్యక్రమంలో అంతగిరి కొమురయ్య, సలేంద్ర రాములు యాదవ్, ఒడ్నాల శంకర్, ఎనుగుల మల్లయ్య, కల్లెపల్లి సతీష్, గోపు కవిత శ్రీనివాస్, చీకటి స్వరూప పోచాలు, రాపెల్లి శ్రీనివాస్, నీలి శ్రీనివాస్, మొల్మూరి విజయారావు, బోండ్ల శ్రీనివాస్, తీగల సదయ్య, తీగలదర్మపురి, గాండ్ల సదయ్య, గుంటి రమేష్, కల్లెపల్లి రవి, కుమ్మరి భిక్షపతి, గాండ్ల సదయ్యలతో పాటుపలువురు పాల్గొన్నారు.

మరోసారి ఆశీర్వదించండి

కాల్వశ్రీరాంపూర్, అక్టోబర్18: పెద్దంపేట, లక్ష్మీపురం, ఇద్లాపూర్‌లో ట్రినిటీ విద్యాసంస్థల చైర్మన్ దాసరి ప్రశాంత్ రెడ్డి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. మనోహర్‌రెడ్డిని మరోసారి ఆశీర్వదించి అసెంబ్లీకి పంపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ నూనేటి సంపత్, జడ్పీటీసీ వంగళ తిరుపతిరెడ్డి, సర్పంచులు బండ రవీందర్‌రెడ్డి, ఓదెల రవి, దొంతరవేన రజిత తిరుపతి, ఉప సర్పంచ్ బోయిని చందర్, నాయకులు దేవేందర్‌రెడ్డి, యుగేంధర్‌రెడ్డి, జిన్న రాంచంద్రారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, సుమలత, కమలమ్మ, నర్సింహారెడ్డి, గరిగంటి స్వప్న, దాసరి స్వామి, జక్కుల మోహన్, సదాశివరెడ్డి, చంద్రారెడ్డి, నూనేటి కుమార్, బొల్లి ప్రేమ్‌కుమార్, ధర్మల రవి, కుంభం రాజు పాల్గొన్నారు.

దాసరిని గెలిపించాలని ప్రచారం

ఓదెల, అక్టోబర్ 18: పెద్దపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ బీఆర్ఎస్ శ్రేణులు భీమరిపల్లి, గూడెం, కొమిరె తదితర గ్రామాల్లో బీఆర్ఎస్ కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేశారు. తొమ్మిదేళ్లలో సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో ఎంపీపీ కునారపు రేణుకాదేవి, సర్పంచ్ కల్లెపల్లి సరిత– రవి, గోవిందుల ఎల్లస్వామి, ఎంపీటీసీ ఐరెడ్డి సరోజన– కిషన్‌రెడ్డి, సదయ్య, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

జూలపల్లిలో ఇంటింటా ప్రచారం

జూలపల్లి, అక్టోబర్ 18 : పెద్దపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ మండల కేంద్రంలో రెండో రోజు బుధవారం ఎంపీపీ కూసుకుంట్ల రమాదేవి, మనోహర్‌రెడ్డి సతీమణి పుష్పలత కలిసి ఇంటింటా ఎన్నికల ప్రచారం చేశారు. మహిళలకు బొట్టు పెట్టి కారు గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. దాసరి మనోహర్ రెడ్డిని మరోసారి ఆశీర్వదించి మరింత అభివృద్ధికి తోడ్పడాలని పేర్కొన్నారు ఇక్కడ వైస్ ఎంపీపీ మొగురం రమేశ్, ఎంపీటీసీ కత్తెర్ల శ్రీనివాస్, ఏఎంసీ మాజీ చైర్మన్ కంది చొక్కారెడ్డి, నాయకులు నాడెం మల్లారెడ్డి, అడువాల తిరుపతి, పొలవేని సతీశ్, ఉయ్యాల వెంకటేశ్, మద్దెల స్వామి, సంకెండ్ల లక్ష్మణ్ పాల్గొన్నారు.

చిన్నకల్వలలో ప్రచారం

సుల్తానాబాద్‌రూరల్, అక్టోబర్18: చిన్నకల్వలలో ఎంపీపీ పొన్నమనేని బాలాజీరావు, ఆర్‌బీఎస్ జిల్లా అధ్యక్షుడు పాలరామారావు, బీఆర్ఎస్ మండలా ధ్యక్షుడు పురం ప్రేమ్‌చందర్‌రావు పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి విస్తృత ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. సర్పంచ్ ఏరు కొండ రమేశ్‌గౌడ్, ఎంపీటీసీ సంపత్, కార్యకర్తలు ఉన్నారు.

కాల్వశ్రీరాంపూర్ : ప్రశాంత్‌రెడ్డికి స్వాగతం పలుకుతున్న మహిళలు

సుల్తానాబాద్ రూరల్ : ప్రచారంలో మహిళలు

ఓదెల : ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న చేస్తున్నఎంపీపీ, నాయకులు

ట్రినిటీ కళాశాలలో బతుకమ్మ వేడుకల్లో విద్యార్థినులు, అధ్యాపకులు

వైభవంగా బతుకమ్మ సంబురాలు

పెద్దపల్లి కమాన్, అక్టోబర్ 18 : పెద్దపల్లి ట్రినిటీ ఇంజినీరింగ్ కళాశాలలో బుధవారం బతుకమ్మ వేడుకలను వైభవంగా నిర్వహించారు. విద్యార్థిను లు, మహిళా లెక్చరర్లు తీరొక్క పూలతో బతుకమ్మ లను పేర్చారు. కళాశాల ఆవరణలో బతుకమ్మలను పెట్టి ఆడి పాడారు. ట్రెడిషనల్ డే నిర్వహించారు. విద్యార్థినులు, మహిళలకు ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి, ట్రినిటీ విద్యాసంస్థల చైర్మన్ దాసరి ప్రశాంత్‌రెడ్డి బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కళాశాల అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ అశోక్‌కుమార్, ప్రిన్సిపాల్ డాక్టర్ మణి గణేశ్, సురేశ్‌కుమార్, రాజిరెడ్డి, నటరాజన్, డాక్టర్ ఆరిఫ్, ప్రభాకర్, డాక్టర్ కౌసల్య, పద్మిని, స్వాతి, ఆంజనే యులు, విజయ, సంధ్య, అపర్ణ పాల్గొన్నారు. రంగంపల్లిలోని శ్రీచైతన్య వొకేషనల్ జూనియర్ కళాశాలలో బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ పండుగ విశిష్టతను విద్యార్థినులకు వివరించారు.

కలెక్టరేట్‌లో

పెద్దపల్లి కలెక్టరేట్ ఆవరణలో బుధవారం టీఎన్‌జీవోఎస్ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుక లు నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్లు శ్యామ్‌ప్రసాద్‌లాల్, అరుణశ్రీ, టీఎన్‌జీవోఎస్ అధ్యక్షుడు బొంకూరి శంకర్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బతుకమ్మ విశిష్టతను కలెక్టర్ ముజామ్మిల్‌కాన్ వివరించారు. బతుకమ్మలను అందంగా పేర్చి ఒక చోట పేర్చి కోలాటం ఆటలు ఆడి పాడారు.

సుల్తానాబాద్‌లో..

సుల్తానాబాద్, అక్టోబర్ 18 : పట్టణంలోని వివేకానందపురిలో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. విద్యార్థినులు, చిన్నారులు ఆడిపాడారు.

మంత్రి ఈశ్వర్ విజయం సాధించాలని మొక్కులు

ధర్మారం,అక్టోబర్18: రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో మంత్రి కొప్పుల ఈశ్వర్ ధర్మపురి ఎమ్మెల్యేగా విజయం సాధించాలని బీఆర్ఎస్‌వై నాయకులు కొండగట్టు అంజన్నకు మొక్కుకున్నారు. అధ్యక్షుడు మంద శ్రీనివాస్ ఆధ్వర్యంలో యువకులు కొండగట్టు అంజన్న ఆలయాన్ని సందర్శించి పూజలు చేయించారు. కార్యక్రమంలో సభ్యులు పులి శ్రీనివాస్,గుమ్మడి అశోక్, న్యాతరి మహేశ్, అన్నెడ మహిపాల్ రెడ్డి, నేరెళ్ల కల్యాణ్, యశోద కిరణ్ కుమార్,నేరెళ్ల ప్రదీప్, పులి మహేందర్, పులి శివకృష్ణ పాల్గొన్నారు.

దుర్గామాతకు పూజలు

జూలపల్లి, అక్టోబర్ 18 : మండల కేంద్రంలోని శ్రీ రావుల మల్లికార్జునస్వామి ఆలయం ఆవరణలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపంలో బుధవారం జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ రఘువీర్‌సింగ్, ఆయన సతీమణి జూలపల్లి మాజీ జడ్పీటీసీ ప్రీతిరఘువీర్‌సింగ్ బుధవారం ప్రత్యేక పూజలు చేశారు. సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు దారబోయిన నరసింహం ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. కుమ్మరికుంటలోని దుర్గామాత మండపంలో మహిళలు కుంకుమ పూజలు నిర్వహించారు.

రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు ఎంపిక

ధర్మారం,అక్టోబర్18: కటికెనపల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థిని బల్ల సింధుప్రియ రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైంది. ఈ నెల 16న రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంటలో నిర్వహించిన ఉమ్మడి కరీంనగర్ జిల్లాస్థాయి పోటీల్లో ప్రతిభ చూపింది. ఎస్‌జీఎఫ్ అండర్–17 విభాగంలో బాలికల జట్టుకు ఎంపికైంది. ఈనెల 19నుంచి 22 వరకు మహబూబ్‌నగర్‌లో జరిగే పోటీల్లో కరీంనగర్ జిల్లా జట్టు తరపున సింధుప్రియ పాల్గొననుందని హెచ్ఎం మల్లేశం, పీఈటీ తమ్మనవేని కుమార్, పాఠశాల చైర్మన్ శంకర్ తెలిపారు.

జూలపల్లి, అక్టోబర్ 18 :జూలపల్లి ప్రభుత్వ బాలుర ఉన్నత ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థి అమరగాని చక్రీనాథ్‌గౌడ్ రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపియ్యాడు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాస్థాయి ఎస్‌జీఎఫ్ బాలుర విభాగం జట్టుకు ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా ఆ క్రీడాకారుడికి హెచ్ఎం లక్ష్మణ్, పీడీ అక్కపాక సురేశ్, ఉపాధ్యాయులు అభినందించారు.

ఓదెల, అక్టోబర్ 18: కనగర్తి జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు వేల్పుల అక్షయ డిస్కస్ త్రో, షాట్ పుట్‌లో, గుంటి కావ్య రన్నింగ్‌లో, రాయిల్ల కల్యాణి లాంగ్ జంప్‌లో, రాదండి ఆశ్రిత్ లాంగ్ జంప్‌లో, దొడ్డి కార్తీక్ రన్నింగ్‌లో, పిట్టల అరుణ్ కుమార్ రన్నింగ్‌లో మెడల్స్ సాధించినట్లు పీఈటీ శ్రీవిష్ణు తెలిపారు.వారిని గ్రామస్తులు ఎంఆర్ రాజయ్య అభినందించారు.

కేబుల్ ఆపరేటర్ల యూనియన్ కార్యవర్గం

ధర్మారం,అక్టోబర్18: శ్రీలక్ష్మీనరసింహస్వామి కేబుల్ టీవీ ఆపరేటర్స్ యూనియన్ నూతన కమిటీని బుధవారం ఎన్నుకున్నారు. మండలంలోని కేబుల్ ఆపరేటర్లు ప్రత్యేకంగా సమావేశమయ్యారు. యూనియన్ అధ్యక్షుడిగా ఠాగూర్ హనుమాన్ సింగ్, గౌరవాధ్యక్షుడిగా నేరెళ్ల అంజయ్య గౌడ్, ఉపాధ్యక్షుడిగా ఆవుల సత్యం యాదవ్, ప్రధాన కార్యదర్శిగా చింతల తిరుపతి, సహాయ కార్యదర్శి గా పిట్టల తిరుపతి,ప్రచార కార్యదర్శిగా తొగరి సత్యం,కోశాధికారిగా అజ్మీర రతిలాల్ నాయక్, సలహాదారులుగా మామిడి శ్రీనివాస్ రెడ్డి,సామంతుల వెంకటేశ్, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. కొత్తగా ఎన్నికైన కమిటీ వారిని తోటి సభ్యులు అభినందించారు.